

**శ్రీ సహకార ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం భక్తుల సందడి**

- దాతల సహకారం వెలకట్టలేనిది
- ఆలయ చైర్మన్ ఆంజనేయ శర్మ

3 లో..









# ప్రజా పాలనలో... రైతు ఉత్సవాలు

- 53 బస్సుల ద్వారా నర్మెట్టకు తరలించేందుకు ఏర్పాట్లు పూర్తి
- పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొనాలి : జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 21 : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన రైతు ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా రైతులు ఉత్సాహంగా పాల్గొనాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శనివారం ఒక ప్రకటన తెలిపారు.మొదటి రోజు 20 న శుక్రవారం నాడు మెదక్ జిల్లా పరిధిలోని 10 మండలాలకు చెందిన 500 మంది రైతులను 10 బస్సుల ద్వారా తరలించి, అలాగే శనివారం నాడు మరొక 10 మండలాలకు చెందిన 500 మంది రైతులను నంగునూ రు మండలం నర్మెట్ట గ్రామంలో సిద్దిపేట జిల్లాలో నిర్వహిస్తున్న రైతు ఉత్సవాలకు పంపించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు వ్యవసాయ మరియు అనుబంధ విశ్వవిద్యాల యాల శాస్త్రవేత్తలతో సాంకేతిక చర్చలు జరిపి, ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన పొందారు. అదేవిధంగా, ఉత్తమ రైతుల అనుభవాలను తెలుసుకొని తమ వ్యవసాయంలో అమలు చేయదగిన పద్ధతులను గ్రహించినట్లు వివరించారు. అలాగే, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ వ్యవసాయ మరియు అనుబంధ శాఖలకు చెందిన అధునాతన సాంకేతిక ప్రదర్శన స్టాళ్లను సందర్శించి, కొత్త సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించు కుంటున్నారని చెప్పారు.

మిగతా 3లో...



గరికపాటి మాటలు అగ్రవర్ణ

## అహంకారానికి నిదర్శనం

- పేద విద్యార్థులను కించపరిచిన గరికపాటి పై తక్షణ చర్యలు తీసుకోవాలి
- ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రోళ్ల మహేష్ డిమాండ్

2 లో..

మిగతా 4లో...

# భక్తిశ్రద్ధలతో ఘనంగా రంజాన్ వేడుకలు



కొడిపల్లి ప్రజా జ్యోతి , మార్చి 21: పవిత్ర రంజాన్ పండుగను కౌడిపల్లి మండల కేంద్రంలో శనివారం ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే సంప్రదాయ దుస్తుల్లో దర్గా వద్దకు చేరుకున్న వారు ప్రత్యేక నమాజులు నిర్వహించి అల్లాహ్ దయ కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ ఉపవాసం, నియమ నిష్ఠలు, దానధర్మాలకు ప్రతీకగా నిలుస్తుందని, సమాజంలో మత సామరస్యాన్ని పెంపొందించే మహత్తర పండుగగా పేర్కొన్నారు.ప్రార్థనల అనంతరం పెద్దలు, చిన్నలు పరస్పరం “ఈద్ ముబారక్” అంటూ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆలింగనం చేసుకుని సోదర భావాన్ని చాటుకున్నారు. గ్రామంలో ఎక్కడ చూసినా ఆనందోత్సాహాల నడుమ పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున గౌడ్ , వార్డు సభ్యులు మక్బూల్ రమేష్ నాయక్ మురళి నాయక్ దేవేందర్ మాజీ కోఆప్షన్ నెంబర్ మహమ్మద్ హైమద్ రసూల్ అన్వర్ రఫీ పాషా జక్కి బాయ్ కాంగ్రెస్ నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్తా రాగుల భూమయ్య రమేష్ గౌడ్ రమేష్ అశోక్ పెద్దలు యువకులు, ముస్లిం సోదర సోదరీమణులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పెద్ద శంకరంపేటలో ఘనంగా రంజాన్ వేడుకలు

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి:**
పెద్ద శంకరంపేట్ మండలంలో పవిత్ర రంజాన్ పండుగను ముస్లిం సోదర సోదరీమణులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈద్–ఉల్–ఫితర్ సందర్భంగా ఉదయం నుంచే మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) నిర్వహించారు. పండుగ సందర్భంగా భక్తులు కొత్త దుస్తులు ధరించి మసీదులకు తరలివచ్చి సమూహంగా ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ "ఈద్ ముబారక్" అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ మాసం ముగింపుగా జరుపుకునే ఈ పండుగ ఆనందం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుంది. ఇళ్లలో ప్రత్యేక వంటకాలు, ముఖ్యంగా సేమియా (షీర్ ఖుర్మా) తయారు చేసి హిందూ స్నేహితులకు చుట్టుపక్కల బంధుమిత్రులతో పంచుకున్నారు. చిన్నపిల్లలు పెద్దల ఆశీర్వాదాలు తీసుకుంటూ పండుగను ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ముస్లిం సోదరులకు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మొత్తంగా పెద్ద


శంకరంపేట్ మండలంలో రంజాన్ వేడుకలు శాంతియుతంగా జరుపుకున్నారు.

# ఎన్నికల హామీ నిలబెట్టుకున్న ప్రవీణ్ ముదిరాజ్

**-రూ.50వేలు ఖర్చు చేసి ఈద్గా నిర్మాణం**

**-రంజాన్ సందర్భంగా ప్రవీణ్ ముదిరాజ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ముస్లిం సోదరులు**







**అందోలు, మార్చి21, (ప్రజాజ్యోతి):**
సర్పంచ్ ఎన్నికల సందర్భంగా సొంత మేనిఫెస్టోలో పొందుపరిచిన ఎన్నికల హామీని ప్రవీణ్ ముదిరాజ్ నిలబెట్టుకున్నారు. అందోల్ మండలం కన్సాన్ పల్లి గ్రామంలో పోటాపోటీగా జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికల సందర్భంగా సొంత మేనిఫెస్టోతో బరిలో నిలిచి ప్రవీణ్ ముదిరాజ్ విజయ దుందుభి మోగించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు గ్రామంలోని ఈద్గా నిర్మాణం కోసం రూ. 50వేలు సొంత నిధులు ఖర్చు చేసి ఈద్గా నిర్మాణం చేపట్టారు. ఈద్గా నిర్మాణం పనులు ఇటీవల పూర్తి కాగా రంజాన్ పండుగ సందర్భంగా గ్రామంలోని ముస్లిం సోదరులు ఈద్గా వద్దకు వెళ్ళి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ప్రవీణ్ ముదిరాజ్ ను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ఇచ్చిన మాట కోసం కట్టుబడి పనిచేసే తత్వం తనదని సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఈద్గా నిర్మాణం కోసం మాట ఇవ్వడం జరిగిందని, ఈద్గా వద్దకు వాహనాల రాకపోకలకోసం రోడ్డు లేకపోయినా రంజాన్ పండుగ నాటికి ఈద్గా నిర్మాణం పనులు పూర్తి చేయాలనే సంకల్పంతో కూలీలను పెట్టి నిర్మాణ పనులకు అవసరమైన సామాగ్రిని తరలించి పనులు చేయించినట్లు తెలిపారు. ఆ అల్లా దయతో పనులు చకచకా సాగిపోయాయి, ముస్లిం సోదరులు ప్రార్థనలు చేసే ఈద్గా నిర్మాణం సకాలంలో పూర్తయిందని అన్నారు. భవిష్యత్తులో కూడా ముస్లిం సోదరుల కోసం తాను అండగా ఉంటానని అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని మైనారిటీ నాయకులను ఒక్కొక్కరిని ప్రత్యేకంగా కలుస్తూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిపాల్, యువ నాయకులు ఈశ్వర్, బాల్ రాజ్, సిద్దు, మైనారిటీ నాయకులు అబేద్ మియా, వహీద్, షాన్ మియా, అబ్దుల్, జాహంగీర్, మురియాద్ తదితరులు పాల్గొన్నారు.



# కొల్చారం లో ఘనంగా ఈదుల్ ఫితర్ వేడుకలు

**కొల్చారం (ప్రజాజ్యోతి) మార్చి 21:**
ప్రపంచ వ్యాప్తంగా శాంతి సౌభాగ్యాలు వెల్లివిరిసి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కొల్చారం ఇమామ్ మహమ్మద్ ఈసాక్ శాంతి సందేశాన్ని ఇచ్చారు. శనివారం నాడు కొల్చారం మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు ఈదుల్ ఫితర్ వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. కొల్చారం, రంగంపేట ఈద్గాల వద్ద ప్రత్యేక సామూహిక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఇమామ్



మహమ్మద్ ఈసాక్ శాంతి సందేశాన్ని ఇచ్చారు. ప్రార్థనల అంతరం ముస్లిం సోదరులు ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొని పండగ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రసిద్ధ షేక్ షాబొద్దిన్ దర్గా లో ప్రత్యేక ప్రార్థనల అంతరం ముస్లిం సోదరులు ఇమామ్ మహమ్మద్ ఈసాక్, అరిఫోద్దీన్, సయ్యద్ సాదాక్ అలీ, ఖదీర్, లు మాట్లాడుతూ హిందు, ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఐఎంఎల్ డిపో కార్మికుడు మృతి





**కొల్చారం (ప్రజాజ్యోతి ) మార్చి 21 :** కొల్చారం మండల కేంద్రంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. కొల్చారం నుంచి కౌడిపల్లి వైపు వెళ్తున్న ఐఎంఎల్ డిపో కార్మికుడు నాగం నగేష్ (40) ను వెనుక నుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో ఘటన చోటుచేసుకుంది. స్థానికులు, కొల్చారం పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. చిన్న ఘానపూర్ కు చెందిన నాగం నగేష్ తన ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్నాడు. ఈ క్రమంలోనే అతివేగంగా వెనుక నుంచి వచ్చిన బేలానో కారు బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నగేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఏ ఎస్సై లక్ష్మి రెడ్డి సిబ్బందితో వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించే దిశగా విచారణ కొనసాగుతోంది. ఈ సంఘటనతో చిన్న ఘానపూర్ గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

# గ్రామాలలో ఘనంగా రంజాన్ వేడుకలు



**కొండాపూర్ ప్రజా జ్యోతి :**
ప్రేమ శాంతి ఆత్మ నిర్భరణతో అందరూ ముందుకెళ్లాలని సోదర భావానికి ప్రతీక రంజాన్ పండగని బిఆర్ఎస్ మైనార్టీ మండల అధ్యక్షుడు జలీల్ అన్నారు. శుక్రవారం రంజాన్ పండుగను కొండాపూర్ మండలంలోని అన్ని గ్రామాలలో ముస్లింస్ మైనార్టీలు ఘనంగా జరుపుకొని ఈద్గా ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతసాగర్ లో బిఆర్ఎస్ మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండి జలీల్ రంజాన్ పండుగ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆయనను సైదాపూర్ మాజీ సర్పంచ్ రామా గౌడ్, వార్డ్ మెంబర్ కిరణ్, మాజీ మెంబర్లు భూపాల్ గౌడ్, రఘు నాథ్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు అనిల్, సురేష్ కలిసిన వారిలో ఉన్నారు. ఎంఐఎం పార్టీ అధ్యక్షు డు అజీమ్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ ఒకరినొకరు అలింగణం చేసుకొని పండగ శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేద్దాం

**-4 లక్షల తో సీసీ రోడ్డు నిర్మాణం -సర్పంచ్ నెల్లి సంఘమేశ్వర్**

**కొల్చారం( ప్రజాజ్యోతి ) మార్చి 21:** గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ స్పష్టం చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ద్వారా మంజూరైన నాలుగు లక్షలతో శనివారం నాడు రాంపూర్ లోని ఇందిరా కాలనీలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ తో కలిసి సీసీ రోడ్డు నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి సర్పంచ్ నిర్మాణం పనులను ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీశైలం,వార్డు సభ్యులు మంగమ్మ, బాలమణి, సాయిలు, సునీత, రాందాస్, స్వరూప, నాయకులు జంగిటి పోచయ్య, విట్టల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నాగరాజు తదితరులు ఉన్నారు.




# రాయికోడ్‌లో నేడు రైతు మహోత్సవం

**రాయికోడ్ మార్చి 21 (ప్రజా జ్యోతి):**
మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో నేడు రైతు మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని మండల వ్యవసాయ అధికారి సారిక తెలిపారు. ఈ కార్యక్రమాన్ని దృశ్యశ్రవణ మాధ్యమం ద్వారా ప్రసారం చేయనున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం చేయబడుతుంది. అదేవిధంగా యాసంగి సీజన్‌కు సంబంధించి ఎకరాకు రూ.6000 చొప్పున పంట పెట్టుబడి సాయం కింద రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేయనున్నారు. ఈ కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతుంది. రైతు సోదరులు మరియు మీడియా మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరారు.

# తూప్రాన్‌లో అక్రమ ఇసుక రవాణా అడ్డుకున్న పోలీసులు



**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చ్ 21**పూర్, గౌడిగూడెం శివార్లలో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతోందన్న విశ్వసనీయ సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించినట్లు ఎస్ఐ గంగరాజు తెలిపారు. ఈ దాడుల్లో కిష్టాపూర్ శివార్లలో రెండు ట్రాక్టర్లు, గౌడిగూడెం శివార్లలో ఒక ట్రాక్టర్, ఒక హిటాచీ యంత్రం అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుబడ్డాయని ఆయన వివరించారు. అలాగే, ఒక ఇసుక డంపును గుర్తించి, దానిపై రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చి సీజ్ చేయించినట్లు తెలిపారు. పట్టుబడిన వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్ఐ గంగరాజు పేర్కొన్నారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని, ఇటువంటి కార్యకలాపాలపై ప్రజలు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఎస్ఐ తెలిపారు.



# అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్ సునీత మహిపాల్

**అందోలు, మార్చి21, (ప్రజాజ్యోతి):**
అందోలు మండలం కన్సాన్ పల్లి గ్రామంలో వయసు పైబడి అనారోగ్యంతో చనిపోయిన వని లక్ష్మమ్మ(85) కుటుంబీకులకు శనివారం ఆర్థిక సాయం అందజేసి సర్పంచ్ సునిత మహిపాల్ తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా గ్రామ ప్రజల మంచి చెడులో తోడుగా ఉంటానని ఇచ్చిన మాట అనుగుణంగా సర్పంచ్ సునితా మహిపాల్ గ్రామ ప్రజల కష్టసుఖాల్లో చేదోడు వాదోడుగా ఉంటున్నారు. సునిత మహిపాల్ సర్పంచ్ గా ఎన్నికైన నాటి నుండి వివిధ కారణాల చేత గ్రామంలో చనిపోయిన 7మంది కుటుంబీకులకు సుమారు 40వేలు ఆర్థిక సాయం అందజేసారు. ఎన్నికల హామీని నెరవేరుస్తూ గ్రామ ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తున్నారు.



వని లక్ష్మమ్మ కుటుంబీకులను కలిసి సంతాపం ప్రకటించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిపాల్, మొర బోయిన క్రిష్ణ, జైరాం లు, సత్తయ్య, ఈశ్వరయ్య, అడివయ్య, చెంద్రయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో – రైతు ఉత్సవాలు

**-53 బస్సుల ద్వారా నర్మెట్టకు తరలించేందుకు ఏర్పాట్లు పూర్తి**

**-పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొనాలి-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**






**మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 21 :**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన రైతు ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా రైతులు ఉత్సాహంగా పాల్గొనాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శనివారం ఒక ప్రకటన తెలిపారు. మొదటి రోజు 20 న శుక్రవారం నాడు మెదక్ జిల్లా పరిధిలోని 10 మండలాలకు చెందిన 500 మంది రైతులను 10 బస్సుల ద్వారా తరలించి, అలాగే శనివారం నాడు మరొక 10 మండలాలకు చెందిన 500 మంది రైతులను నంగునూ రు మండలం నర్మెట్ట గ్రామంలో సిద్దిపేట జిల్లాలో నిర్వహిస్తున్న రైతు ఉత్సవాలకు పంపించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు వ్యవసాయ మరియు అనుబంధ విశ్వవిద్యాల యాల శాస్త్రవేత్తలతో సాంకేతిక చర్చలు జరిపి, ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన పొందారు. అదేవిధంగా, ఉత్తమ రైతుల అనుభవాలను తెలుసుకొని తమ వ్యవసాయంలో అమలు చేయదగిన పద్ధతులను గ్రహించినట్లు వివరించారు. అలాగే, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ వ్యవసాయ మరియు అనుబంధ శాఖలకు చెందిన అధునాతన సాంకేతిక ప్రదర్శన స్టాళ్లను సందర్శించి, కొత్త సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించు కుంటున్నారని చెప్పారు. ఆదివారం నాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల చేతుల మీదుగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్స వం మరియు ఆయిల్ ఫామ్ రిఫైనరీ శిలాఫలక ఆవిష్కర ణ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు మెదక్ జిల్లా పరిధిలోని 21 మండలాలకు చెందిన 2,650 మంది రైతులను 53 బస్సుల ద్వారా నర్మెట్ట గ్రామానికి తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

# గోమారం గ్రామంలో రంజాన్ సంబరాలు

**- రంజాన్ శుభాకాంక్షలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాధవరెడ్డి**

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 21:**
పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని గోమారం గ్రామంలో ఆనందోత్సాహాలతో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్లిం సోదరులను కలుసుకుని హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలోని మసీదు వద్దకు వెళ్లిన నాయకులు,ముస్లిం సోదరులతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకుంటూ సామరస్యానికి చిహ్నంగా నిలిచారు. రంజాన్ పండుగ మనుషుల మధ్య ప్రేమ,సహనం,దయ గుణాలను పెంపొందించే పవిత్ర పర్వదినమని వారు పేర్కొన్నారు. ఉపవాస దీక్షల ద్వారా ఆత్మశుద్ధి సాధించి,సమాజంలో పరస్పర గౌరవాన్ని పెంచే ఈ పండుగ అందరికీ ఆదర్శమని నాయకులు తెలిపారు. అన్ని మతాలు,కులాలకు అతీతంగా ప్రజలు కలిసిమెలిసి జీవించాలని,ఇలాంటి పండుగలు సమాజంలో ఐక్యతను బలపరుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు,యువకులు,ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ పండుగను సంతోషంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాధవరెడ్డి,స్థానిక సర్పంచ్ హైమావతి ఆంజనేయులు,కాంగ్రెస్ నాయకులు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# గరికపాటి మాటలు అగ్రవర్ణ అహంకారానికి నిదర్శనం

**-పేద విద్యార్థులను కించపరిచిన గరికపాటి పై తక్షణ చర్యలు తీసుకోవాలి**

**-ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రోళ్ల మహేష్ డిమాండ్**



**అందోలు, మార్చి21, (ప్రజా జ్యోతి):** గరికపాటి మాటలు అగ్రవర్ణ అహంకారానికి నిదర్శనంగా ఉన్నాయని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రోళ్ల మహేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థుల అంశంపై ఇటీవల గరికపాటి మాట్లాడిన తీరును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఎర్రోళ్ల మహేష్ మీడియాతో మాట్లాడుతూ.. పేద విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే కాకుండా, ప్రభుత్వ పాఠశాలలపై అపనిందలు మోపుతూ వ్యాఖ్యలు చేసిన గరికపాటి నరసింహారావు పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. ప్రవచనాల పేరుతో పిల్లలపై అసభ్యంగా, అవమానకరంగా మాట్లాడిన గరికపాటి వ్యాఖ్యలు పూర్తిగా అమానవీయమైనవని, ముఖ్యంగా విద్యార్థులను "శోభనం పెళ్లికొడుకు"తో పోల్చడం అనేది విద్యార్థి లోకాన్ని అవమానించడమేనని అన్నారు. పేద పిల్లలు కేవలం కోడిగుడ్డు కోసమే బడికి వస్తున్నారని చెప్పడం వారి పేదరికాన్ని ఎగతాళి చేయడమేనన్నారు.దేశవ్యాప్తంగా అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం విద్యార్థుల హాజరు పెరగడానికి, డ్రాపౌట్ తగ్గించడానికి, పౌష్టికాహార లోపాన్ని తగ్గించడానికి కీలక పాత్ర పోషిస్తున్నదని అనేక అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. స్వయంగా సుప్రీంకోర్టు కూడా ఈ పథకాన్ని అమలు చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే. అలాంటి పథకాన్ని అవహేళన చేస్తూ మాట్లాడటం గరికపాటి అజ్ఞానాన్ని, బాధ్యతారాహిత్యాన్ని బయటపెడుతుందని పేర్కొన్నారు. దేశంలో సుమారు 84శాతం మంది తల్లులు, పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న సమయంలో, విద్యార్థులకు అందించే గుడ్డును 'గాడిద గుడ్డు'గా వ్యాఖ్యానించడం ఆకలిని, పేదరికాన్ని కించపరచడమేనని దీనిని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తున్నారు. విద్యార్థులకు ఉచిత భోజనం, పుస్తకాలు, యూనిఫాంలు అందించడం ప్రభుత్వం యొక్క బాధ్యత అని, దానిని 'బిచ్చం'గా అభివర్ణించడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు.కార్పొరేట్ కంపెనీలకు ఇచ్చే లక్షల కోట్ల రాయితీలపై ఎప్పుడూ స్పందించని గరికపాటి, పేద పిల్లలకు అందించే భోజనంపై విషం కక్కడం దుర్మార్గమని, గరికపాటి మాటలు పూర్తిగా అగ్రవర్ణ అహంకారానికి నిదర్శనం అని, సమసమాజ భావనకు విరుద్ధంగా వ్యవహరిస్తూ సమాజంలో అలజడులు సృష్టించే వారిపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని కోరారు.

# శ్రీ సహకార ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం భక్తుల సందడి

**-దాతల సహకారం వెలకట్టలేనిది -ఆలయ చైర్మన్ ఆంజనేయ శర్మ,,**



**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 21:** శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కుల గ్రామ శివారులో స్వయంభూగా వెలిసిన శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. ఉదయం నుంచే వివిధ గ్రామాలు,పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, ప్రత్యేక పూజలు,అర్చనలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక మంది భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించి. వ్రతం అనంతరం పూజారి చేత తీర్థప్రసాదాలు అందించగా భక్తులు భక్తి భావంతో స్వీకరించారు. దేవస్థానం వద్ద భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసి నీరు,ప్రసాదం వంటి సదుపాయాలు కల్పించారు. భక్తులు శాంతియుతంగా క్యూలైన్లలో నిలబడి దర్శనం చేసుకోవడం గమనార్హం. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారి ఆశీస్సులు పొంది తమ కోరికలు నెరవేరాలని ప్రార్థించారు. ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోవడంతో భక్తులు ఆనందభరితంగా పాల్గొన్నారు. అలాగే కీర్తిశేషులు నందాల మణికంఠ జ్ఞాపకార్థం వారి తండ్రి నందాల నర్సింలు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానానికి శాశ్వత నిత్య అన్నప్రసాదానికి 51116 రూపాయలు విరాళంగా ఆలయ చైర్మన్ ఆంజనేయ శర్మ కి అందజేశారు,వారితో పాటు రామకృష్ణ ఆలయ సిబ్బంది ఉన్నారు.

# గుడూరు గ్రామంలో రంజాన్ పర్వదిన వేడుకలు


**- ముస్లిం సోదరులకు కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు**



**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 21:** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని గుడూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని మసీదు వద్దకు వెళ్లి ముస్లింలతో కలసి రంజాన్ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. నాయకులు మాట్లాడుతూ రంజాన్ పండుగ శాంతి,సహనం,పరస్పర ప్రేమకు ప్రతీక అని పేర్కొన్నారు. ఉపవాస దీక్షల ద్వారా మనస్సును పవిత్రం చేసుకునే ఈ పర్వదినం సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. అలాగే అన్ని మతాలు,కులాలకు అతీతంగా ప్రజలు ఐక్యంగా జీవించాల్సిన అవసరం ఉందని,ఇలాంటి పండుగలు మన మధ్య బంధాలను మరింత బలపరుస్తాయని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజిక్ ఆప్షన్ నెంబర్ మన్సూర్,మాజీ సర్పంచ్ గడ్డమీద కృష్ణ,నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్,ఆంజనేయులు,ఇసుగారి అరుణ్, వెంకటేష్,సోను బాయ్,గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు,యువకులు,ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# పిల్లుట్ల గ్రామంలో పారిశుద్ధ కార్మికులకు సర్పంచ్

**బుర్ర మురళి గౌడ్ చేత నిత్యావసర సరుకులు,సేఫ్టీ కిట్లు పంపిణీ**



**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 21:** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ బుర్ర మురళి గౌడ్ పారిశుద్ధ కార్మికులకు నిత్యావసర సరుకులు,సేఫ్టీ కిట్లు పంపిణీ చేశారు. గ్రామంలో శుభ్రత సేవలు అందిస్తున్న కార్మికుల సేవలను గుర్తిస్తూ వారికి ఈ సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నాగేష్,ఉపసర్పంచ్ గొల్ల స్వామి,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాఘవరెడ్డి,వార్డు సభ్యులు గొల్ల బిక్షపతి,పిల్లి మధు,తలారి హనుమంతు,గుర్రాల కుమార్,గాండ్ల ఆంజనేయులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మిడాల ప్రభు, పిల్లి వెంకటయ్య,గుర్రాల బాలేష్,పెద్దపులి సతీష్,చిప్ప రమేష్,పోచగౌడ్,యువ నాయకుడు బాసంపల్లి నర్సింలు గౌడ్,నాయకులు రవీందర్,పిల్లి శివకుమార్,పిల్లి సుధాకర్, కమ్మరి రాము,కమ్మరి మసుదన్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జిల్లా అధికార ప్రతినిధులుగా ఎన్నికైన నేతలకు ఘన సన్మానం

**- జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు**

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 21:** మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధులుగా ఎన్నికైన బండారి గంగాధర్,మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డిలను జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్,మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి,మండల అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండారి గంగాధర్ మాట్లాడుతూ,తనపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ కీలకమైన జిల్లా పదవిని అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో పార్టీకి కట్టుబడి మరింత బాధ్యతగా,శక్తివంతంగా పనిచేస్తానని చెప్పారు. అలాగే టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే నర్సాపూర్ నియోజకవర్గంలోని సీతారాంపూర్ గ్రామంలో జరగబోయే సీతారాముల కళ్యాణ మహోత్సవానికి కాంగ్రెస్ నాయకులకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీశైలం యాదవ్,రాధాకృష్ణ,మన్నె శ్రీనివాస్,మాలోత్ లక్ష్మణ్,మాజీ సర్పంచ్ ఆకుల నర్సింలు,సురేందర్ గౌడ్,మన్నె వెంకటేష్,ఆంజనేయులు గౌడ్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

